AXIS BANK

# అతి ముఖ్యమైన నియమ నిబంధనలు

ఈ అతి ముఖ్యమైన నియమనిబంధనలు, ఇందులో పొందుపరిచిన సమాచారం అంతా క్రెడిట్ కార్డుదారులు/క్రెడిట్ కార్డు దరఖాస్తుదారులు/బ్యాంకు ఖాతాదారులు/బ్యాంకుకు చెందిన క్రెడిట్ కార్డు ఉత్పత్తులపై ఆసక్తి చూపుతున్న వారికి తక్షణం వర్తిస్తుంది. ఈ ఎంఐటీసీ మార్పులకు లోబడి ఉంటాయి. కార్డుదారులతో బ్యాంకు కుదుర్చుకున్న ఒప్పందానికి అదనంగా ఈ నియమ నిబంధనలను చదువుకోవాలి.

## A) ఛార్జీల షెడ్యూల్

### 1. జాయినింగ్, వార్షిక, & యాడ్ ఆన్ కార్డ్ ఫీజు

| క్రెడిట్ కార్డు రకం | జాయినింగ్ ఫీజ్ (రూ) | వార్షిక ఫీజు 2వ సంవత్సరం నుంచి (రూ.) | యాడ్ ఆన్ కార్డ్ |
|---|---|---|---|
| యాక్సిస్ బ్యాంక్ ఇన్‌ఫినైట్ క్రెడిట్ కార్డు | నిల్ | నిల్ | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ బజ్ క్రెడిట్ కార్డు | 750 | 750 | నిల్ |
| ఇండియన్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు | 500 | 500 | నిల్ |
| ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు | 500 | 500 | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ ఫ్రీఛార్జ్ క్రెడిట్ కార్డు | 250 | 250 | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ ఫ్రీఛార్జ్ ప్లస్ క్రెడిట్ కార్డు | 350 | 350 | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ ఏస్ క్రెడిట్ కార్డు | 499 (కార్డు అందుకున్న 45 రోజుల్లోపు | 499 (తదుపరి సంవత్సరం రూ.2,00,000 | నిల్ |

| | | | |
|---|---|---|---|
| | రూ.10000 ఖర్చు చేసినట్టు అయితే ఇది రద్దు అవుతుంది) | ఖర్చు చేసినట్టు అయితే ఇది రద్దవుతుంది) | |
| ప్రత్యేక క్రెడిట్ కార్డు | 3,000 (బర్గండీ ఖాతాదారులకు నిల్ ) | 3,000 (బర్గండీ ఖాతాదారులకు నిల్) | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ అట్లాస్ క్రెడిట్ కార్డు | 5,000 | 5,000 | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ బర్గండీ ప్రైవేట్ క్రెడిట్ కార్డు | 50,000 (బర్గండీ ప్రైవేట్ ఖాతాదారులకు నిల్ ) | 50,000 (బర్గండీ ప్రైవేట్ ఖాతాదారులకు నిల్) | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ రిజర్వ్ క్రెడిట్ కార్డు | 50,000 | 50,000 | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ మ్యాగ్నస్ క్రెడిట్ కార్డు | 10,000 | 10,000 | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ విస్తారా ఇన్ఫినైట్ క్రెడిట్ కార్డు | 10,000 | 10,000 | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ విస్తారా సిగ్నేచర్ క్రెడిట్ కార్డు | 3,000 | 3,000 | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్ విస్తారా  క్రెడిట్ కార్డు | 1,500 | 1,500 | నిల్ |
| ప్రివిలేజ్ క్రెడిట్ కార్డు | 1,500 | 1,500 | నిల్ |
| మైల్స్ & మోర్ వర్ల్డ్ సెలక్ట్ క్రెడిట్ కార్డు | 10,000 | 4,500 | నిల్ |

| | | | |
|---|---|---|---|
| మైల్స్ & మోర్ వర్ల్డ్ క్రెడిట్ కార్డు | 3,500 | 3,500 | నిల్ |
| Neo | 250 | 250 | నిల్ |
| యాక్సిస్ బ్యాంక్  ఆరా క్రెడిట్ కార్డు | 749 | 749 | నిల్ |
| ఎల్ఐసీ కార్డులు | నిల్ | నిల్ | నిల్ |
| ప్రయాణ ప్రయోజనాలతో సిగ్నేచర్ | 1,500 | 1,000 (తదుపరి సంవత్సరం రూ.2,4 లక్షవు ఖర్చు చేసినట్టు అయితే ఇది రద్దవుతుంది) | నిల్ |
| మై వింగ్స్ | 1,200 | 500 | నిల్ |
| మై ఛాయిస్ | 250 (ఇమేజ్ కార్డు కోసం అదనపు ఫీజు రూ. 150) | 250 | నిల్ (ఇమేజ్ కార్డు ఫీజు రూ. 150) |
| మై జోన్ | 500 | 500 | నిల్ |
| మై బిజినెస్ | 999 | 499 | నిల్ |
| ప్లాటినం | 500 (కార్డు అందుకున్న 45 రోజుల్లోపు రూ.5000 ఖర్చు చేసినట్టు అయితే ఇది రద్దు అవుతుంది) | 200 (తదుపరి సంవత్సరం రూ.1,00,000 ఖర్చు చేసినట్టు అయితే ఇది రద్దవుతుంది) | నిల్ |
| టైటానియం | 250 (కార్డు అందుకున్న 45 రోజుల్లోపు రూ.2500 ఖర్చు చేసినట్టు అయితే ఇది రద్దు | 100 (తదుపరి సంవత్సరం రూ.50,000 ఖర్చు చేసినట్టు అయితే ఇది రద్దవుతుంది) | నిల్ |

| | | | |
|---|---|---|---|
| | అవుతుంది | | |
| మై జోన్ ఈజీ కార్డు | 500 | 500 | నిల్ |
| ప్రైడ్ ప్లాటినం | నిల్ | 250 (తదుపరి సంవత్సరం రూ.20,000 ఖర్చు చేసినట్టు అయితే ఇది రద్దవుతుంది) | నిల్ |
| ప్రైడ్ సిగ్నేచర్ | నిల్ | 500 (తదుపరి సంవత్సరం రూ.40,000 ఖర్చు చేసినట్టు అయితే ఇది రద్దవుతుంది) | నిల్I |

## 2. ఫైనాన్స్ / వడ్డీ ఛార్జీలు (జూన్ 12, 2021 నుంచి)

| యాక్సిస్ బ్యాంక్ కార్డు రకం | పొడిగించిన క్రెడిట్‌పై ఓవర్‌డ్యూ వడ్డీ | | క్యాష్ అడ్వాన్స్‌పై వడ్డీ | |
|---|---|---|---|---|
| | నెలవారీ రేటు | వార్షిక రేటు | నెలవారీ రేటు | వార్షిక రేటు |
| యాక్సిస్ బ్యాంక్ బర్గండి క్రెడిట్ కార్డు | 1.5% | 19.56% ప్రతీ సంవత్సరం | 1.5% | 19.56% ప్రతీ సంవత్సరం |

| | | | | |
|---|---|---|---|---|
| ప్రైడ్ ప్లాటినం, ప్రైడ్ సిగ్నేచర్ కార్డు | 2.95% ప్రతీ నెల | 41.75% ప్రతీ సంవత్సరం | 2.95% ప్రతీ నెల | 41.75% ప్రతీ సంవత్సరం |
| ప్రివిలేజ్ / యాక్సిస్ బ్యాంక్ సెలక్ట్ క్రెడిట్ కార్డు /యాక్సిస్ బ్యాంక్ అట్లాస్ క్రెడిట్ కార్డు / మైల్స్ & మోర్ వర్ల్డ్ సెలక్ట్ కార్డు /మైల్స్ & మోర్ వర్ల్డ్ కార్డు /మై జోన్/మై ఛాయిస్ /మై వింగ్స్/యాక్సిస్ విస్తారా సిగ్నేచర్ క్రెడిట్ కార్డు/ యాక్సిస్ బ్యాంక్  విస్తారా క్రెడిట్ కార్డు /ప్లాటినం/టైటానియం / నియో /బజ్/గోల్డ్/సిల్వర్ /ఇండియన్ ఆయిల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు / యాక్సిస్ బ్యాంక్  విస్తారా ఇన్ఫినైట్ క్రెడిట్ కార్డు / యాక్సిస్ బ్యాంక్  ఆరా క్రెడిట్ కార్డు / ఎల్ఐసీ కార్డు | 3.6% ప్రతీ నెల | 52.86% ప్రతీ సంవత్సరం | 3.6% ప్రతీ నెల | 52.86% ప్రతీ సంవత్సరం |
| యాక్సిస్ బ్యాంక్ రిజర్వ్ క్రెడిట్ కార్డు / యాక్సిస్ బ్యాంక్ మ్యాగ్నస్ క్రెడిట్ కార్డు | 3.0% ప్రతీ నెల | 42.58% ప్రతీ సంవత్సరం | 3.0% ప్రతీ నెల | 42.58% ప్రతీ సంవత్సరం |
| ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు / యాక్సిస్ బ్యాంక్ ఫ్రీ ఛార్జ్ క్రెడిట్ కార్డు | 3.6% ప్రతీ నెల | 52.86% ప్రతీ సంవత్సరం | 3.6% ప్రతీ నెల | 52.86% ప్రతీ సంవత్సరం |

| | | | | |
|---|---|---|---|---|
| /యాక్సిస్ బ్యాంక్‌ప్రీ ఛార్జ్ ప్లస్ క్రెడిట్ కార్డు / యాక్సిస్ బ్యాంక్ ఏస్ క్రెడిట్ కార్డు | | | | |
| ఇన్‌స్టా ఈజీ కార్డు /మై జోన్ ఈజీ కార్డు/ప్రివిలేజ్ ఈజీ కార్డు | 3.4% ప్రతీ నెల | 49.36% ప్రతీ సంవత్సరం | 3.4% ప్రతీ నెల | 49.36% ప్రతీ సంవత్సరం |

**ఫైనాన్స్ / వడ్డీ ఛార్జీ వివరాలు:**

1) వడ్డీ వీటిపై విధించడం జరుగుతుంది;
   - బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లింపు తుది తేదీలోపు చెల్లించనట్టు అయితే బకాయి మొత్తంపైన, ఆ తర్వాత కొత్త ట్రాన్సక్షన్స్ (ట్రాన్సక్షన్ తేదీ నుంచి) పై బకాయి మొత్తాన్ని పూర్తిగా చెల్లించనంత వరకు.

   - క్యాష్ అడ్వాన్స్‌పై విత్ డ్రా చేసిన తేదీ నుంచి చెల్లింపు తేదీ వరకు

   - పేమెంట్ తుది తేదీ నాటికి కనీస బకాయి మొత్తం చెల్లించనట్టు అయితే లేట్ పేమెంట్ ఫీజులు/వడ్డీ విధించడం జరుగుతుంది.

   - ఇతర క్రెడిట్ కార్డు అకౌంట్స్ నుంచి బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ చేసినట్టు అయితే బ్యాంకర్ చెక్/ఎన్ఈఎఫ్‌టీ ద్వారా బదిలీ చేసిన మొత్తంతో పాటు మీ కార్డు ఖాతాపై చేసిన కొనుగోలు మొత్తంపై.

2) కార్డు అకౌంట్ క్లోజ్ చేసినా బకాయి మొత్తం క్లియర్ చేయనంత వరకు పైన ఫైనాన్స్ ఛార్జ్ చెల్లించాల్సి ఉంటుంది.

3) ఇతర ఫీజులు & ఛార్జీలు

| | |
|---|---|
| క్యాష్ విత్‌డ్రాయల్ ఫీజు ** | 2.5% (కనీసం రూ. 500) నగదు మొత్తం; యాక్సిస్ బ్యాంక్ బర్గండీ ప్రైవేట్, రిజర్వ్, మ్యాగ్నస్ క్రెడిట్ కార్డుపై రద్దు |
| బ్రాంచుల్లో క్యాష్ పేమెంట్‌పై కోసం ఫీజు | రూ. 100<br>బర్గండీ ప్రైవేట్ క్రెడిట్ కార్డుపై రద్దు |
| కార్డు రీప్లేస్‌మెంట్ ఫీజు | రూ..100<br>యాక్సిస్ బ్యాంక్ ఏస్ క్రెడిట్ కార్డు, యాక్సిస్ బ్యాంక్ విస్తార ఇన్ఫినైట్ క్రెడిట్ కార్డు, యాక్సిస్ బ్యాంక్ విస్తారా సిగ్నేచర్ క్రెడిట్ కార్డు, యాక్సిస్ బ్యాంక్‌విస్తారా క్రెడిట్ కార్డు, మ్యాగ్నస్, రిజర్వ్ క్రెడిట్ కార్డు, బర్గండీ ప్రైవేట్ క్రెడిట్ కార్డు, యాక్సిస్ బ్యాంక్ ఆరా క్రెడిట్ కార్డు, యాక్సిస్ బ్యాంక్‌అట్లాస్ క్రెడిట్ కార్డుకు రద్దు |
| డూప్లికేట్ స్టేట్‌మెంట్ ఫీజు | రద్దు |
| బర్గండీ ప్రైవేట్ క్రెడిట్ కార్డుపై లేట్ పేమెంట్ ఫీజు | రద్దు |
| యాక్సిస్ బ్యాంక్ ఏస్ క్రెడిట్ కార్డుపై లేట్ పేమెంట్ ఫీజు | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.100 కంటే తక్కువుంటే నిల్ |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 101 – రూ. 300గా ఉంటే రూ.100 |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 301 - రూ 1,000 ఉంటే రూ.300 |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ 1,001 - రూ. 5,000 ఉంటే రూ.500 |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 5,001 -రూ. 10,000 ఉంటే రూ.600 |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 10,001 అంత కంటే ఎక్కువ ఉంటే రూ.700 |
| ఇతర కార్డులపై లేట్ పేమెంట్ ఫీజు | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 300 |

| | |
|---|---|
| | వరకు ఉంటే నిల్ |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 301 - రూ. 500 ఉంటే రూ.100 |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 501 రూ.1000 మధ్యన ఉంటే రూ.500 |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.1001 – రూ.10,000 మధ్యన ఉంటే రూ.500 |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.10,001 -రూ.25,000 మధ్యన ఉంటే రూ.750 |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 25,001 -రూ.50,000 మధ్యన ఉంటే రూ.1,000 |
| | చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.50,000 కంటే ఎక్కువ ఉంటే రూ.1,000 |
| ఓవర్ లిమిట్ పెనాల్టీ *** యాక్సిస్ బ్యాంక్ ఏస్ క్రెడిట్ కార్డులపై | ఓవర్ లిమిట్ మొత్తంపై 3% (కనీసం రూ. 500) |
| ఇతర యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై ఓవర్ లిమిట్ పెనాల్టి *** | ఓవర్ లిమిట్ మొత్తంపై 2.5% (కనీసం రూ. 500) బర్గండీ ప్రైవేట్ క్రెడిట్ కార్డుపై రద్దు |
| ఛార్జ్ స్లిప్ రిట్రైవల్ ఫీజు లేదా కాపీ రిక్వెస్ట్ ఫీజు | రద్దు |
| ఔట్ స్టేషన్ చెక్ ఫీజు | రద్దు |
| చెక్ రిటర్న్ లేదా డిజానర్ ఫీజు లేదా ఆటో డెబిట్ రివర్సల్ (బ్యాంకు అకౌంట్ ఔట్ ఆఫ్ ఫండ్స్) | కనీసం రూ.450, గరిష్టంగా రూ.1500కు లోబడి పేమెంట్‌పై 2% బర్గండీ ప్రైవేట్ క్రెడిట్ కార్డుపై రద్దు |
| రైల్వే టికెట్ల కొనుగోలు లేదా రద్దుపై | ఐఆర్‌సీటీసీ /ఇండియన్ రైల్వేలు సూచించిన ప్రకారం |

| | |
|---|---|
| ఫ్యూయల్ ట్రాన్సాక్షన్ సర్‌ఛార్జ్ | ట్రాన్సాక్షన్ మొత్తంపై 1%<br>(రూ.400 నుంచి రూ.4000 మధ్యన ఉండే ఫ్యూయల్ లావాదేవీలపై రీఫండ్ చేయడం జరుగుతుంది. ప్రతీ నెలా గరిష్ఠంగా రూ.400 వరకు; ప్రైడ్ ప్లాటినంపై రూ.250 మాత్రమే. మై ఛాయిస్, నియో, బజ్,<br>యాక్సిస్ బ్యాంక్ విస్తారా క్రెడిట్ కార్డు మరియు యాక్సిస్ బ్యాంక్ విస్తారా సిగ్నేచర్ క్రెడిట్ కార్డు) పై రీఫండ్ వర్తించదు.<br><br>ఫ్యూయల్ సర్‌ఛార్జ్ (ఏమైనా ఉంటే) పై పన్నులు ఏమైనా విధించినట్టు అయితే వాటిని రద్దు చేయడం కుదరదు, దాన్ని కార్డుదారు భరించాల్సి ఉంటుంది. |
| విదేశీ కరెన్సీ లావాదేవీ ఫీజు<br>**** | యాక్సిస్ బ్యాంక్  మ్యాగ్నస్ క్రెడిట్ కార్డుపై లావాదేవీ విలువలో 2%;<br>యాక్సిస్ బ్యాంక్   రిజర్వ్ క్రెడిట్ కార్డుపై లావాదేవీ విలువలో 1.5%;<br>బర్గండీ ప్రైవేట్‌పై నిల్;<br>ఇతర కార్డులపై లావాదేవీ విలువపై 3.50% |
| ట్రాన్సాక్షన్స్ కోసం మొబైల్ అలర్ట్స్ | రద్దు |
| హాట్ లిస్టింగ్ ఛార్జీలు | రద్దు |
| బ్యాలెన్స్ ఎంక్వైరీ ఛార్జీలు | రద్దు |

నోట్: i) ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రకారం అన్ని ఫీజులు, వడ్డీల, ఇతర ఛార్జీలపై జీఎస్టీ ఉంటుంది. అవి భారత ప్రభుత్వంపు సంబంధిత నిబంధనల ప్రకారం మార్పులకు లోబడి ఉంటాయి.

ii) ఎప్పటికప్పుడు ఛార్జీలు లేదా ఫీజులను మార్చే హక్కు లేదా తన సబబు అని భావించిన  కొత్త ఛార్జీలు లేదా ఫీజులను విధించే హక్కు బ్యాంకు కలిగి ఉంటుంది. వీటికి

సంబందించి కస్టమరుకు కనీసం ఒక నెల రోజుల ముందు సమాచారం ఇవ్వడం జరుగుతుంది.

***లేట్ పేమెంట్ ఫీజు:** చెల్లింపు తుది గడువు తేదీ నాటికి కనీస మొత్తం కంటే తక్కువ మొత్తం అందుకున్నా లేదీ ఎటువంటి చెల్లింపు కార్డుదారు జరపకపోయినా లేట్ పేమెంట్ ఫీజు విధించడం జరుగుతుంది. లేట్ పేమెంట్ ఫీజు విధించకుండా చూసేందుకు చెల్లింపు తుది గడువు తేదీకి ముందే యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు ఖాతాపై స్పష్టమైన మొత్తం జమయ్యేలా చూసుకోవాలి.

****క్యాష్ విత్‌డ్రాయల్ ఫీజు:** క్రెడిట్ కార్డు దరఖాస్తు సమయంలో ఎంచుకున్న వినియోగ ప్రాధాన్యతను బట్టి సదరు ఏటీఎం(లు) యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుకు అనుకూలంగా ఉన్నట్టు అయితే  భారతదేశంలో లేదా విదేశాల్లో కార్డుదారు యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు ద్వారా నగదు విత్ డ్రా చేసుకోవచ్చు.  పైన పేర్కొన్న రీతిలో వాటిపై ట్రాన్సాక్షన్ ఫీజు విధించడం జరుగుతుంది. అట్టి మొత్తం కార్డుదారు తదుపరి స్టేట్‌మెంట్‌లో వస్తుంది. ఈ ఛార్జీలు కేవలం బ్యాంకు ఛార్జీలు మాత్రమే. బ్యాంకుతో లింకుకాని కొన్ని ఏటీఎంలు విత్ డ్రాయల్ ఛార్జీలు కూడా వసూలు చేస్తాయి.

*****ఓవర్ లిమిట్ ఫీజు:**  క్రెడిట్ పరిమితిని మించి క్రెడిట్ మొత్తాన్ని ఉల్లంఘించి కార్డుదారు ప్రయత్నించిన కొన్ని నిర్దిష్ట లావాదేవీలను బ్యాంక్ ఆమోదించవచ్చు, ఓవర్-లిమిట్ మొత్తంలో 2.5% ఓవర్-లిమిట్ రుసుము (కనీసం రూ. 500కి లోబడి) విధించబడుతుంది. ఫీజులు లేదా వడ్డీ ఛార్జీల కారణంగా ఓవర్-లిమిట్ స్థితి ఏర్పడవచ్చు.

******విదేశీ కరెన్సీలో ఛార్జీలు:** భారత రూపాయల్లో కాకుండా ఏదైనా ఇతర కరెన్సీలో జరిపే లావాదేవీని భారతీయ రూపాయల్లోకి మార్చడం జరుగుతుంది. అది లావాదేవీ జరిగిన రోజే జరగకపోవచ్చు. యాక్సిస్ బ్యాంకుతో ఆ లావాదేవీ సెటిల్ అయిన రోజు ఆ మార్పిడి చోటుచేసుకుంటుంది. ఒకవేళ లావాదేవీ అమెరికన్ డాలర్లలో జరిగినట్టు అయితే, ఆ మార్పడిని అమెరికన్ డాలర్లలోకి కన్వర్ట్ చేసి ఆ తర్వాత ఆ అమెరికన్ డాలర్ల మొత్తాన్ని భారతీయ రూపాయల్లోకి మార్చడం జరుగుతుంది. చట్ట ప్రకారం ఏదైనా వర్తించే నిర్దిష్ట రేటు లేనట్టు అయితే వీసా/మాస్టర్ కార్డు, అది ఏదైతే అది, దాన్ని బట్టి

అమెరికన్ డాలర్ మార్పిడి రేటును సెటిల్మెంట్ రోజున అట్టి లావాదేవీపై కరెన్సీ కన్వర్షన్ ఫ్యాక్టర్ అసెస్మెంట్ (ప్రస్తుతం 3.50%) పెరుగుదలను తీసుకోవడం జరుగుతుంది.

కస్టమర్ చేపట్టిన విదేశీ లావాదేవీలపై రీఫండ్పై అదనంగా 3.5% ఫీజు పడుతుంది.

**వడ్డీ లెక్కింపు కోసం ఉదాహరణ:**

మీ నెలవారీ స్టేట్మెంట్ ప్రతీ నెలా 20వ తేదీన జనరేట్ అవుతుందని పాత బకాయిలన్నీ మీరు పూర్తిగా చెల్లించారు, మీ క్రెడిట్ కార్డు ఖాతాపై ఎటువంటి బకాయి లేదు అనుకోండి.

మీరు ఇంటి కోసం రూ.25000 విలువైన వస్తువులు జూన్ 12న కొనుగోలు చేశారు, అలాగే జూన్ 15న ఏటీఎం నుంచి రూ.5000 నగదు విత్ డ్రా చేశారు.

| తేదీ | లావాదేవీ రకం | మొత్తం | వివరము |
|---|---|---|---|
| 12 జూన్ | కొనుగోలు | రూ.25,000 డెబిట్ | క్రెడిట్ కార్డుపై జరిపిన కొనుగోలు |
| 15 జూన్ | నగదు విత్ డ్రాయల్ | రూ .5,000 డెబిట్ | క్రెడిట్ కార్డుపై విత్ డ్రా చేసిన నగదు |
| 20 జూన్ | వడ్డీ | రూ .35.50 డెబిట్ | విత్ డ్రా చేసిన నగదు రూ. 5,000* 6 రోజులు* 3.6%*12 నెలలు/365 రోజులు = నెలవారీ రేటు 35.50 |
| 20 జూన్ | క్యాష్ ట్రాన్సాక్షన్ ఫీజు | రూ.500 డెబిట్ | 5000*2.5% = రూ. 125 ఇది రూ. 500 కంటే తక్కువ |
| 20 జూన్ | వడ్డీపై జీఎస్టీ | రూ.6.39D డెబిట్ | 35.50*18% = రూ.6.39 |
| 20 జూన్ | ఫీజుపై జీఎస్టీ | రూ.90.00 డెబిట్ | 500*18% = రూ.90 |

| | | |
|---|---|---|
| **క్లోజింగ్ బ్యాలెన్స్** | **రూ.30,631.89** డెబిట్ | **చెల్లించాల్సిన మొత్తం** |

మీ మంత్లీ స్టేట్‌మెంట్ జూన్ 20న జనరేట్ అవుతుంది. అందులో ఈ ఎంట్రీలు ఉంటాయి

వ్యక్తిగత కొనుగోలు, రివాల్వ్ ప్రవర్తన, వర్తించే వడ్డీ రేటు ఆధారంగా వాస్తవ వడ్డీ లెక్కింపు మారుతూ ఉంటుంది. 20 జూన్ స్టేట్‌మెంట్ కోసం మీ గడువు తేదీ జూలై 10. మీరు జూలై 10న రూ.5000 చెల్లించి, జూలై 11న రూ.10,000 కొనుగోళ్లు చేసినట్లయితే, జూలై 20న వచ్చే మీ నెలవారీ స్టేట్‌మెంట్ కింది ఎంట్రీలను కలిగి ఉంటుంది:

| **తేదీ** | **ట్రాన్సాక్షన్ రకం** | **అమౌంట్** | **వివరణ** |
|---|---|---|---|
| ఒపెనింగ్ బ్యాలెన్స్ | | రూ. 30,631.89 డెబిట్ | గత స్టేట్‌మెంట్ నుంచి క్యారీ ఫార్వాడ్ అయిన బ్యాలెన్స్ |
| 10 జులై | పేమెంట్ | రూ. 5,000 క్రెడిట్ | పాత స్టేట్‌మెంట్ బకాయిలు చెల్లింపు |
| 11 జులై | కొనుగోళ్లు | రూ. 10,000 డెబిట్ | క్రెడిట్ కార్డుపై జరిపిన కొనుగోళ్లు |
| 20 జులై | వడ్డీ | రూ. 1,413.85 డెబిట్ | రూ. 1,413.85 బ్రేకప్ ఈ విధంగా ఉంటుంది: |

a) రూ. 25,000 పై వడ్డీ @ 3.6% ప్రతి నెల 12 జూన్ నుంచి 20 జూలై వరకు (39 రోజులు) [రూ. 25,000 x 3.6% x 39 రోజులు x 12 నెలలు / 365 రోజులు = రూ. 1153.97].

b) రూ. 5000 పై వడ్డీ @ 3.6% ప్రతి నెల, 21 జూన్ నుంచి 10 జూలై వరకు (20 రోజులు) [5000 x 3.6% x 20 రోజులు x 12 నెలలు / 365 రోజులు = రూ. 118.36].

c) రూ. 10,000 పై వడ్డీ @ 3.6% ప్రతి నెల 11 జూలై నుంచి 20 జూలై వరకు (10 రోజులు) [రూ. 10,000 x 3.6% x 10 రోజులు x 12 నెలలు / 365 రోజులు = 118.36].

d) 631.39 పై వడ్డీ (వడ్డీ + ట్రాన్సక్షన్ ఫీజు + గత స్టేట్‌మెంట్‌లో విధించిన పన్ను) @ 3.6% ప్రతి నెల 20 జూన్ నుంచి 20 జూలై వరకు (31 రోజులు) [రూ. 631.39 x 3.6% x 31 రోజులు x 12 నెలలు / 365 రోజులు = రూ. 23.16].

| | | | |
|---|---|---|---|
| 20 జూలై | జీఎస్‌టీ | రూ. 254.49 డెబిట్ | రూ. 1,413.85*18% = రూ. 254.49 |
| **ముగింపు బ్యాలెన్స్** | | **రూ. 37300.23** డెబిట్ | **చెల్లించాల్సిన మొత్తం** |

వ్యక్తిగత కొనుగోలు, రివాల్వ్ ప్రవర్తన, వర్తించే వడ్డీ రేటు ఆధారంగా వాస్తవ వడ్డీ లెక్కింపు మారుతూ ఉంటుంది. ప్రతీ నెలా కేవలం మినిమం పేమెంట్ మాత్రమే చేస్తున్నట్టు అయితే మీ బకాయి మొత్తంపై విధించే వడ్డీ కారణంగా రీపేమెంట్ వ్యవధి సంవత్సరాల తరబడి సాగుతూ ఉంటుంది.

**బర్గండీ ప్రైవేట్‌పై వడ్డీ లెక్కింపు ఉదాహరణ:**
మీ నెలవారీ స్టేట్‌మెంట్ ప్రతీ నెలా 20వ తేదీన జనరేట్ అవుతుందని పాత బకాయిలన్నీ మీరు పూర్తిగా చెల్లించారు, మీ క్రెడిట్ కార్డు ఖాతాపై ఎటువంటి బకాయి లేదు అనుకోండి.

మీరు జూన్ 12న ఇంటి సరుకుల కోసం రూ.25,000 కొనుగోళ్లు జరిపారు, అలాగే జూన్ 15న ఏటీఎం ద్వారా రూ.5000 క్యాష్ విత్ డ్రా చేశారు.

జూన్ 20న జనరేట్ అయ్యే మీ నెలవారీ స్టేట్‌మెంట్‌లో దిగువ తెలిపిన ఎంట్రీలు ఉంటాయి:

| తేదీ | లావాదేవీ రకం | మొత్తం | వివరణ |
|---|---|---|---|
| 12 జూన్ | కొనుగోలు | రూ. 25,000 డెబిట్ | క్రెడిట్ కార్డుపై జరిపిన కొనుగోలు |
| 15 జూన్ | క్యాష్ విత్ డ్రాయల్ | రూ. 5,000 డెబిట్ | క్రెడిట్ కార్డుపై విత్ డ్రా చేసిన క్యాష్ |
| **ముగింపు బ్యాలెన్స్** | | **రూ. 30,000.00 డెబిట్** | **చెల్లించాల్సిన మొత్తం** |

వ్యక్తిగత కొనుగోలు, రివాల్వ్ ప్రవర్తన, వర్తించే వడ్డీ రేటు ఆధారంగా వాస్తవ వడ్డీ లెక్కింపు మారుతూ ఉంటుంది. 20 జూన్ స్టేట్‌మెంట్ కోసం మీ గడువు తేదీ జూలై 10. మీరు జూలై 10న రూ.5000 చెల్లించి, జూలై 11న రూ.10,000 కొనుగోళ్లు చేసినట్లయితే, జూలై 20న వచ్చే మీ నెలవారీ స్టేట్‌మెంట్ కింది ఎంట్రీలను కలిగి ఉంటుంది:

| తేదీ | లావాదేవీ రకం | అమౌంట్ | వివరణ |
|---|---|---|---|
| ఒపెనింగ్ బ్యాలెన్స్ | | రూ. 30,000.00 డెబిట్ | గత స్టేట్‌మెంట్ నుంచి క్యారీ ఫార్వర్డ్ బ్యాలెన్స్ |
| 10 జూలై | చెల్లింపు | రూ. 5,000 క్రెడిట్ | గత స్టేట్‌మెంట్ బకాయిల చెల్లింపులకు |
| 20 జూలై | వడ్డీ | రూ. 1,168.69 డెబిట్ | రూ. 1168.69 బ్రేకప్ ఇలా ఉంటుంది: |
| 11 జూలై | కొనుగోళ్లు | రూ. 10,000 డెబిట్ | క్రెడిట్ కార్డుపై జరిపిన కొనుగోళ్లు |

రూ. 25,000 పై వడ్డీ @ 1.50% ప్రతీ నెల, 12 జూన్ నుంచి 20 జూలై వరకు (39 రోజులు) [రూ. 25,000 x 1. 5% x 39 రోజులు x 12 నెలలు / 365 రోజులు = రూ. 480.29]

రూ. 5000 పై వడ్డీ @ 1.50% ప్రతీ నెల, 15 జూన్ నుంచి 10 జూలై వరకు (26 రోజులు) [5000 x 2.95% x 26 రోజులు x 12 నెలలు / 365 రోజులు = రూ. 64.10]

రూ. 10,000 పై వడ్డీ @ 1.50% ప్రతీ నెల, 11 జూలా నుంచి 20 జూలై వరకు (10 రోజులు) [రూ. 10,000 x 2.95% x 10 రోజులు x 12 నెలలు / 365 రోజులు = 49.32].

| | | | |
|---|---|---|---|
| 20 జులై | జీఎస్టీ | రూ. 206.85 డెబిట్ | రూ. 1,149.17*18% = రూ. 206.85 |
| క్లోజింగ్ బ్యాలెన్స్ | | రూ. 36,685.36 డెబిట్ | మొత్తం చెల్లింపు బకాయి |

**B) లేట్ పేమెంట్ ఫీజు లెక్కింపు**

చెల్లింపు తుది గడువు తేదీ నాటికి కనీస మొత్తం కంటే తక్కువ మొత్తం అందుకున్నా లేదీ ఎటువంటి చెల్లింపు కార్డుదారు జరపకపోయినా లేట్ పేమెంట్ ఫీజు విధించడం జరుగుతుంది. లేట్ పేమెంట్ ఫీజు విధించకుండా చూసేందుకు చెల్లింపు తుది గడువు తేదీకి ముందే యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు ఖాతాపై స్పష్టమైన మొత్తం జమయ్యేలా చూసుకోవాలి.

**C) క్రెడిట్, క్యాష్ విత్‌డ్రాయల్ / అడ్వాన్స్ ఫీజు**

- **క్రెడిట్ పరిమితి:** కార్డుదారుకు నిర్దేశించిన పరిమితి ఇది. మొత్తం బకాయి సహా అన్ని లావాదేవీలు, ఫీజులు, ఛార్జీలు ఏవి కూడా ఈ పరిమితిని మించరాదు.

- **క్యాష్ పరిమితి:** కార్డుదారుకు నిర్దేశించిన క్యాష్ అడ్వాన్స్ పరిమితి ఇది. ఈ పరిమితి క్రెడిట్ లిమిట్ కంటే తక్కువుంటుంది. అది మొత్తం క్రెడిట్ లిమిట్‌లో భాగంగా ఉంటుంది.

ఎటీఎంల నుంచి విత్ డ్రా చేసే నగదుపై ట్రాన్సాక్షన్ ఫీజు విధించబడుతుంది. రిటెయిల్ కొనుగోళ్లలో 100% బ్యాలెన్స్ చెల్లింపును చెల్లింపు తుది గడువు తేదీన జరపకపోతే

వడ్డీ విధించడం జరుగుతుంది. కాని నగదు విత్ డ్రాయల్‌కు సంబంధించి విత్ డ్రా చేసిన రోజు నుంచే వడ్డీ విధించడం జరుగుతుంది.

- **అందుబాటు క్రెడిట్ లిమిట్:** అందుబాటు క్రెడిట్ లిమిట్ అన్నది కేటాయించిన క్రెడిట్ పరిమితి, ఆ సమయంలో కార్డుపై ఉన్న బకాయి మొత్తం తీసేస్తే ఉండే మొత్తం. ప్రైమరీ కార్డుదారుకు కేటాయించిన క్రెడిట్ లిమిట్‌ను యాడ్ ఆన్ కార్డుదారు(లు) పంచుకుంటారు.

- **నగదు పరిమితి అందుబాటు:** అందుబాటు నగదు లిమిట్ అన్నది కేటాయించిన నగదు పరిమితి, ఆ సమయంలో కార్డుపై ఉన్న బకాయి ఉన్న నగదు మొత్తం తీసేస్తే ఉండే మొత్తం.

**ఇంటర్నేషనల్ లిమిట్:** అంతర్జాతీయంగా ఉపయోగించేందుకు కార్డుదారుకు అంతర్జాతీయ పరిమితిని కేటాయించడం జరుగుతుంది. కార్డు దరఖాస్తు సమయంలో అంతర్జాతీయ వినియోగాన్ని ఎవరైతే ఎంచుకుంటారో వారికే మాత్రమే ఇది వర్తిస్తుంది. ఇది మీ వెల్కమ్ కిట్‌లో పేర్కొన్న అంతర్జాతీయ లిమిట్ ప్రకారం ఉంటుంది.

- క్రెడిట్, క్యాష్, అంతర్జాతీయం (ఏమైనా ఉంటే) పరిమితులన్నవి ప్రతీ కార్డుదారునికి మారుతూ ఉంటాయి. కార్డు అందజేసే సమయంలో అందించే వెల్కమ్ లెటర్ ద్వారా దీన్ని కార్డుదారుకు తెలియజేయడం జరుగుతుంది. ఆ విషయాన్ని ప్రతీ నెలా కార్డుదారుకు పంపే స్టేట్‌మెంట్‌లోనూ వెల్లడించడం జరుగుతుంది. ప్రతీ నెలా అందించే స్టేట్‌మెంట్‌లో అందుబాటులో ఉన్న క్రెడిట్ లిమిట్ పేర్కొనడం జరుగుతుంది.

    - **మల్టీ కార్డుల లిమిట్ షేరింగ్:** యాక్సిస్ బ్యాంకు తన స్వీయ విచక్షణపై కార్డుదారు ప్రస్తుతం ఉపయోగిస్తున్న కార్డు స్థానంలో మరో రకం కార్డు అందించే అధికారం కలిగి ఉంది. ఏ కార్డుపైనైనా క్రెడిట్ లిమిట్, క్యాష్ లిమిట్ అన్నది ఏ సమయంలోనైనా యాక్సిస్ బ్యాంకు స్వీయ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. అన్ని యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుల క్రెడిట్ లిమిట్ ఒక్కటిగానే ఉంటుంది. మీ యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుపై ఉండే క్రెడిట్ లిమిట్ వేర్వేరుగా ఉన్నా ఉమ్మడిగా అన్ని కార్డులకు ఉమ్మడి పరిమితి ఉంటుంది. వ్యక్తిగత కార్డు స్థాయి లేదా

కస్టమర్ స్థాయిలో షేర్డ్ లిమిట్ అన్నది బ్యాంకు అంతర్గత మార్గదర్శకాలపై బ్యాంకు స్వీయ విచక్షణకు లోబడి ఉంటుంది. కేటాయించిన క్రెడిట్ పరిమితికి మించి బకాయి దాటినప్పుడు ఓవర్ లిమిట్ ఛార్జీలు వర్తిస్తాయి.

- **వినియోగంపై ఆర్‌బీఐ మార్గదర్శకాలు**
  ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం భారతదేశంలో కాంటాక్ట్ ఆధారిత పాయింట్లలో (ఎటీఎం, పీఓఎస్ అంటే పాయింట్ ఆఫ్ సేల్ డివైసులు) ఉపయోగించేందుకు మాత్రమే వెసులుబాటు కలిగి ఉంటాయి. మీ వినియోగ ప్రాధాన్యతను మీరు సెట్ చేసుకోవచ్చు లేదా మార్చుకోవచ్చు. యాక్సిస్ బ్యాంకు మొబైల్ యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ లేదా కస్టమర్ కేర్‌ను సంప్రదించడం /సమీపంలోని బ్రాంచును సందర్శించడం ద్వారా మీ కార్డుపై ఎప్పుడైనా లావాదేవీ పరిమితులు అంటే కాంటాక్ట్ లెస్ లావాదేవీలను వెసులుబాటు లేదా ఆ సదుపాయాన్ని రద్దు చేసుకోవడం ఏర్పాటు చేసుకోవచ్చు. మీ కార్డు ముందు భాగంలో కనిపించే కాంటాక్ట్ లెస్ గుర్తు అది కాంటాక్ట్‌లెస్ ఉపయోగానికి సిద్ధంగా ఉన్నట్టు తెలియజేస్తుంది. ఒకవేళ మీ కార్డు పైన పేర్కొన్న లావాదేవీలకు సపోర్టు చేయనట్టు అయితే మీరు ప్రాధాన్యతలు/పరిమితులను ఏర్పాటు చేసుకోవాలి. మీ విజ్ఞప్తి కోసం కస్టమర్ కేర్‌ను సంప్రదించండి లేదా ఏదైనా బ్రాంచును సందర్శించండి.

**D) క్రెడిట్ – ఫ్రీ వ్యవధి**

వడ్డీ రహిత వ్యవధి అన్నది లావాదేవీ జరిపిన తేదీని బట్టి 20 నుంచి 50 రోజులుగా ఉంటుంది.

**గ్రేస్ పీరియడ్‌కు సంబంధించిన ఉదాహరణ:** జూన్ 20 నుంచి జూలై 20 వరకు స్టేట్ మెంట్ సమయం ఉన్న కార్డుకు చెల్లింపు తుది తేదీ ఆగస్టు 10. ఒకవేళ మీరు గత నెలా స్టేట్‌మెంట్‌లోని బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినట్టు అయితే, గ్రేస్ పీరియడ్ ఈ విధంగా ఉంటుంది:

1. జూన్ 24వ తేదీ జరిపిన కొనుగోలుకు ఫ్రీ గ్రేస్ పీరియడ్ అన్నది జూన్ 24 నుంచి ఆగస్టు 10 వరకు అంటే 47 రోజులు ఉంటుంది.

2. జూలై 14న జరిపే కొనుగోలుకు ఉచిత గ్రేస్ పీరియడ్ అన్నది 18 జూలై నుంచి 10 ఆగస్టు వరకు అంటే 23 రోజులు ఉంటుంది. కాబట్టి కొనుగోలు తేదీని బట్టి గ్రేస్ పీరియడ్ మారుతూ ఉంటుంది. అయితే, గత నెల బకాయి మొత్తాన్ని చెల్లింపు తుది తేదీ నాటికి చెల్లించనట్టు అయితే ఫ్రీ క్రెడిట్ వ్యవది అన్నది ఉండదు, వడ్డీ రహిత సమయం కోల్పోతారు. నగదు తీసుకున్నట్టు అయితే ఆ లావాదేవీ జరిగిన నాటి నుంచి చెల్లింపు తేదీ వరకు వడ్డీ విధించడం జరుగుతుంది.

## E) బిల్లింగ్ అండ్ స్టేట్‌మెంట్

i] బిల్లింగ్ స్టేట్‌మెంట్ – పీరియాడిసిటీ & పంపించే విధానం: ఏదైనా లావాదేవీ ఉన్నా లేదా కార్డు ఖాతాపై రూ.100 కంటే ఎక్కువ మొత్తం బకాయి ఉన్నట్టు అయితే ప్రతీ నెలా మీకు స్టేట్‌మెంట్/ఈ-స్టేట్‌మెంట్‌ను బ్యాంకు తన దగ్గరున్న రికార్డుల ప్రకారం మీ చిరునామా/ఈమెయిల్ అడ్రస్‌కు పంపిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం స్టేట్‌మెంట్ అందలేదని మీరు మీ బాధ్యతల నుంచి తప్పించుకోలేదు. తుది చెల్లింపు తేదీ లోపు మీరు బకాయి పడిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది.

ii] దుకాణాల నుంచి జరిపే కొనుగోళ్లు, విధించే చార్జీలను కార్డు నుంచి బ్యాంకు డెబిట్ చేస్తుంది, అలాగే కార్డుదారు బ్యాంకుకు జరిపే చెల్లింపులు, కార్డుదారు పేరున వచ్చే చెల్లింపులను కార్డు ఖాతాకు బ్యాంకు జమ చేస్తుంది.

iii] కార్డుదారుకు బ్యాంకు రివాల్వింగ్ క్రెడిట్ సదుపాయాన్ని అందజేస్తుంది, దాని ప్రకారం స్టేట్‌మెంట్‌లో పేర్కొన్న కనీసం బకాయి మొత్తం (ఎంఏడీ) చెల్లించేందుకు కార్డుదారు ఎంచుకోవచ్చు. స్టేట్‌మెంట్‌పై ఉండే పూర్తి బకాయి మొత్తం (టీఏడీ) లేదా కనీసం బకాయి మొత్తాన్ని (ఎంఏడీ) కార్డుదారు స్టేట్‌మెంట్‌పై పేర్కొన్న చెల్లింపు తుది తేదీ లోపు చెల్లించాల్సి ఉంటుంది.

iv] చెల్లింపు తుది తేదీ నాటికి ఒకవేళ కనీస చెల్లింపు మొత్తం MAD చెల్లించనట్టు అయితే యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు విత్‌డ్రాయల్ లేదా సస్పెండ్ (తాత్కాలికంగా లేదా శాశ్వతంగా) చేయబడుతుంది. అంతే కాదు బ్యాంకు తన స్వీయ విచక్షణ మేరకు యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డును అంగీకరించకూడదని

దుకాణదారులకు సూచిస్తుంది, మరియు/లేదా కార్డు అసోసియేషన్ సిస్టమ్‌లో కార్డును హాట్ లిస్ట్ చేసి కార్డును స్వాధీనం చేసుకుంటుంది.

v] బిల్లింగ్ సమయం లోపు లేదా తుది చెల్లింపు తేదీకి ముందు మీరు కనీస బకాయి మొత్తం కంటే ఎక్కువ మొత్తాన్ని ఒకటి కంటే ఎక్కువ సార్లు లేదా బకాయి మొత్తాన్ని చెల్లించవచ్చు.

vi] కార్డు ఖాతాకు మీరు జరిపే చెల్లింపులు ఈ విధంగా జమ చేయడం జరుగుతుంది:

1. పన్నులు సహా ఫీజులు, ఛార్జీలు
2. వడ్డీ ఛార్జీలు
3. క్యాష్ అడ్వాన్సులు
4. డయల్ ఏ డ్రాఫ్ట్
5. ఈఎంఐ
6. బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్
7. కొనుగోళ్లు

vii] చెల్లింపు కోసం మీరు ఇచ్చిన ఏదైనా ఆదేశాలు గౌరవించబడనట్టు అయితే, కార్డు ప్రయోజనాలు సస్పెండ్/టెర్మినేట్ చేయబడతాయి, బ్యాంకు విచక్షణ మేరకు షెడ్యూల్ ఆఫ్ ఛార్జీల్లో పేర్కొన్న ఫీజు కార్డు ఖాతాపై విధించడం జరుగుతుంది. అట్టి మొత్తం బ్యాంకు విచక్షణ మేరకు మార్పునకు లోబడి ఉంటుంది. అంతే కాదు చట్టపరంగా తగిన చర్య చేపట్టే అధికారం కూడా బ్యాంకు కలిగి ఉంటుంది.

viii] విజ్ఞప్తి చేసినట్టు అయితే డూప్లికేట్ నెలవారీ అకౌంట్ స్టేట్‌మెంట్లను బ్యాంకు జారీ చేస్తుంది. అట్టి దానికి షెడ్యూల్ ఆఫ్ ఛార్జీల్లో పేర్కొన్న రీతిలో సర్వీసు చార్జ్ చెల్లించాల్సి ఉంటుంది, అది బ్యాంకు విచక్షణ మేరకు మారుతూ ఉంటుంది.

ix] మీ కమ్యూనికేషన్ అడ్రస్/ఈమెయిల్ అడ్రస్‌లో ఏమైనా మార్పులు జరిగితే వెంటనే ఆ బ్యాంకుకు ఆ విషయం తెలియజేసి అప్‌డేట్ చేసుకోవాలి. అలా చేయడం వలన ఎటువంటి జాప్యం లేకుండా స్టేట్‌మెంట్లు అందుకోగలుగుతారు.

x] బిల్లింగ్ వివాదాలు –స్టేట్‌మెంట్ జారీ చేసిన 60 రోజుల్లోపు స్టేట్‌మెంట్‌లో ఏమైనా తప్పిదాలు ఉన్నాయని కార్డుదారు(లు) బ్యాంకుకు తెలియజేస్తే తప్పు స్టేట్‌మెంట్ (ట్లు)లోని సమాచారం అంతా సరైనదిగా, కార్డుదారులు అంగీకరించినదిగా భావించడం జరుగుతుంది. అలా పేర్కొన్న తప్పిదాలు సరైనవని బ్యాంకు భావించిన ఎడల, బ్యాంకు తన సంతృప్తి మేరకు తదుపరి విచారణ జరిపేంత వరకు అట్టి ఛార్జిని తాత్కాలిక ప్రాతిపాదికన బ్యాంకు రివర్స్ చేయవచ్చు. బ్యాంకు నిర్వహించిన దర్యాప్తులో అట్టి వాటి బాధ్యత (లోపాలు) కార్డుదారు(లు)దేనని తేలిన ఎడల అట్టి ఛార్జీలను తిరిగి విధించడం జరుగుతుంది. ఆ తదుపరి స్టేట్‌మెంట్‌లో ఆ ఫీజు/ఛార్జీలను షెడ్యూల్ ఆఫ్ ఛార్జెస్ లో పేర్కొన్న రీతిలో రాబట్టుకోవడం జరుగుతుంది.

xi] ఈఎంఐ సదుపాయాన్ని ఎంచుకున్నట్టు అయితే, ఒరిజనల్ లావాదేవీపై వచ్చిన రివార్డు పాయింట్లు ఏమైనా ఉంటే అవి రివర్స్ అవుతాయి.

## F) క్లియరింగ్ టర్న్ అరౌండ్ టైమ్ (టీఎటీ), చెల్లింపు విధానం

దిగువ తెలిపిన విధానంలో కార్డు ఖాతాకు చెల్లింపులు జరపవచ్చు:

**1.నగదు:** కార్డు చెల్లింపు కోసం యాక్సిస్ బ్యాంకుకు చెందిన ఖాతాల్లో నగదును కార్డుదారు డిపాజిట్ చేయవచ్చు. బ్యాంచుల్లో జరిపే అలాటి చెల్లింపుల కోసం ప్రతీ చెల్లింపు లావాదేవీకి రూ.100 ఫీజు ఉంటుంది.
నగదు చెల్లింపు క్లియరెన్స్‌కు పట్టే సమయం – అదే రోజు.

2. **చెక్ / డ్రాఫ్ట్:** యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు నెం. XXXXXXXXXXXXXXX రాసి ఆ చెక్కును ఎంఐఎన్‌సీ కలెక్షన్ బాక్స్ /స్కైఫిన్ బాక్సులు/యాక్సిస్ బ్యాంకు బ్రాంచీల్లోని కౌంటర్లలో అందజేయవచ్చు. చెక్కులు/డ్రాఫ్టులు/ నిర్దేశిత నగరాలు కాకుండా ఇతర ప్రాంతాల్లో చెల్లింపు జరిగే డ్రాఫ్టులపై (ఈ నగరాల జాబితాను బ్యాంకు ఎప్పటికప్పుడు నిర్ణయిస్తుంది, విజ్ఞప్తిపై ఇది లభిస్తుంది) ప్రాసెసింగ్ ఫీజు ఉంటుంది.

యాక్సిస్ బ్యాంకు చెక్కు క్లియరెన్స్‌కు - ఒక (1) పనిదినం. ఇతర బ్యాంకులకు చెందిన చెక్కుల క్లియరెన్స్‌కు రియలజైషన్‌ను బట్టి 3 – 5 రోజులు (ఔట్ స్టేషన్ చెక్కు అయితే మరో రోజు. బ్రాంచుతో ఒకసారి చెక్ చేసుకోండి.)

3. **యాక్సిస్ బ్యాంకు సేవింగ్స్ అకౌంట్ ద్వారా ఇంటర్నెట్ చెల్లింపు:** యాక్సిస్ బ్యాంక్ వెబ్ సైట్ ద్వారా కార్డుదారు ఆన్‌లైన్‌లో చెల్లింపు జరపవచ్చు. దాని కోసం www.axisbank.com. లో లాగ్ ఆన్ అవండి. దీని క్లియరెన్స్ కోసం 1 పని దినం పడుతుంది.

4. **ఆటో –డెబిట్:** ప్రతీ నెలా చెల్లింపు తుది తేదీన తన సేవింగ్స్ అకౌంట్ నుంచి చెల్లింపు జరుపుకోవాలని లిఖితపూర్వకంగా కార్డుదారు ఆదేశం ఇవ్వవచ్చు. ఒకవేళ అట్టి చెల్లింపు తేదీ ఆదివారం అయితే, ఆ మొత్తాన్ని తదుపరి పనిదినం రోజున డెబిట్ చేయడం జరుగుతుంది. దీని క్లియరెన్స్‌కు ఒక (1) పనిదినం పడుతుంది.

5. **క్లిక్ టూ పే /ఎన్‌ఈఎఫ్‌టీ / వీఎంటీ:** మీ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు బకాయిలను మీకు చెందిన ఇతర ఏ సేవింగ్స్ ఖాతా నుంచైనా క్లిక్ టూ పే/ఎన్‌ఈఎఫ్‌టీ/వీఎంటీ ద్వారా చెల్లించవచ్చు.
క్లిక్ టూ పే క్లియరెన్స్‌కు పట్టే సమయం – 3 పనిదినాలు
ఎన్‌ఈఎఫ్‌టీ క్లియరెన్స్‌కు పట్టే సమయం – 1 పనిదినం
వీఎంటీ క్లియరెన్స్‌కు పట్టే సమయం – 2 పనిదినాలు

6. **ఎటీఎం ద్వారా చెల్లింపు:** మీ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు బకాయిలను మీ యాక్సిస్ బ్యాంక్ డెబిట్ కార్డు ద్వారా యాక్సిస్ బ్యాంకుకు చెందిన ఏ ఏటీఎం ద్వారానైనా చెల్లించవచ్చు. దీని క్లియరెన్స్‌కు 1 పనిదినం సమయం పడుతుంది.

7. **ఐఎంపీఎస్ క్రెడిట్ కార్డు పేమెంట్:** ఐఎంపీఎస్ ద్వారా ఏ బ్యాంకు మొబైల్ అప్లికేషన్ ద్వారా అయినా కార్డుదారులు యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుకు రియల్ టైమ్‌లో చెల్లింపు జరపవచ్చు. చెల్లింపుల కోసం మీరు మీ మొబైల్ అప్లికేషన్‌లో వేర్వేరు యాక్సిస్ క్రెడిట్ కార్డు అకౌంట్లు రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ సదుపాయం ద్వారా ఎవరి క్రెడిట్ కార్డుకు ఎవరైనా (తోటి ఉద్యోగులు/స్నేహితులు/జీవిత భాగస్వామి) చెల్లింపు జరపవచ్చు.

క్లియరెన్స్‌కు పట్టే సమయం – అదే రోజు.

## G) టెర్మినేషన్/సరెండర్ / కార్డు సభ్యత్వం రద్దు

ముందస్తు నోటీసు ఇచ్చి లేదా ఇవ్వకుండా ఏ సమయంలోనైనా కార్డుదారు తన కార్డు అకౌంట్‌ను రద్దు /సరెండర్ చేసుకోవచ్చు. కార్డు దుర్వినియోగం కాకుండా చూసేందుకు క్రెడిట్ కార్డులను నాలుగు ముక్కలుగా కత్తిరించాలి. కార్డుపై ఉండే హోలోగ్రామ్, మ్యాగ్నెటిక్ స్ట్రిప్ శాశ్వతంగా నాశనమయ్యేలా చూసుకోవాలి. కస్టమర్ సర్వీసు ఈమెయిల్‌కు పూర్తి కార్డు నెంబర్ తెలియజేస్తూ రాయడం ద్వారా లేదీ కస్టమర్ కేర్‌కు కాల్ చేయడం ద్వారా ఎప్పుడైనా కార్డుదారు తన కార్డు సభ్యత్వాన్ని రద్దు చేసుకోవచ్చు. అట్టి కార్డు ఖాతాపైన ఉన్న బకాయిలు పూర్తిగా చెల్లించిన తర్వాత మాత్రమే ఆ రద్దు అమల్లోకి వస్తుంది. ఏదైనా కార్డుపై ప్రోగ్రామ్ ముగియడం లేదా క్రెడిట్ కార్డు రెన్యూ చేసే సమయంలో బ్యాంకు స్వీయ విచక్షణపై ప్రస్తుతం కార్డుదారు ఉపయోగిస్తున్న కార్డు స్థానంలో మరో కార్డు జారీ చేసే అధికారం బ్యాంకు కలిగి ఉంటుంది. క్రెడిట్ కార్డుపై క్రెడిట్ లిమిట్, క్యాష్ లిమిట్ అన్నది ఎప్పుడూ కూడా యాక్సిస్ బ్యాంకు స్వీయ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. క్లోజర్/రెన్యువల్ సమయంలో ఇచ్చే రీప్లేస్‌మెంట్ కార్డు కోసం కార్డు దరఖాస్తు చెల్లుబాటు కొనసాగుతుంది.

## H) నష్టం / చోరీ / కార్డుల దుర్వినియోగం

కార్డు పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా మీ పిన్ లేదా ఇతర సెక్యూరిటీ సమాచారం ఇతరులకు తెలిసినా మీ అనుమతి లేకుండా దాన్ని వినియోగించినా వెంటనే ఆ విషయాన్ని బ్యాంకుకు తెలియజేయాలి. అలాగే

వెంటనే సమీపంలోని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు/ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఎఫ్ఐఆర్ ) దాఖలు చేసి ఆ కాపీని బ్యాంకుకు సమర్పించాలి. ఒకవేళ ఏదైనా దుర్వినియోగం జరిగినట్టు అయితే, పోగొట్టుకున్న కార్డు బాధ్యత కింద కవరయ్యే మొత్తానికి మాత్రమే బ్యాంకు బాధ్యత పరిమితమవుతుంది. అయితే ఇది విధాన నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. ఎటీఎం లేదా పిన్/పాస్‌వర్డ్/ఓటీపీ/ఎంపిన్/సీవీవీ ద్వారా కార్డుల దుర్వినియోగానికి కార్డుదారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది.

1) **పిన్‌ను సురక్షితంగా ఉంచుకునేందుకు కమ్యూనికేషన్**

కార్డు ఉపయోగించేందుకు కార్డుదారుకు జారీ చేసే వ్యక్తిగత గుర్తింపు సంఖ్య (పిన్) లేదా కార్డుదారు ఎంచుకున్న పిన్ నెంబర్ ఏదైనా సరే అది కార్డుదారుకు మాత్రమే తెలిసి ఉండాలి. అది కార్డుదారు వ్యక్తిగత ఉపయోగం కోసం మాత్రమే. అది ఇతరులకు బదిలీ చేయరాదు, అది అత్యంత రహస్యంగా ఉంచాలి. పిన్ నంబర్‌ను ఇతరులు ఉపయోగించేందుకు వీలు కల్పించేలా ఏ రూపంలో, ఎక్కడ కూడా రాసి ఉంచడం వంటివి చేయకూడదు. బ్యాంకు సిబ్బంది లేదా దుకాణదారులకు లేదా ఇతర థర్డ్ పార్టీలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ విధంగానూ అది స్వచ్ఛందంగా కావచ్చు లేదా ఇతరత్రాకాని పిన్‌ను వెల్లడించకూడదు. కార్డుదారు పిన్ జారీ చేసే సమయంలో అది కార్డుదారుకు మాత్రమే చేరేలా బ్యాంకు తగిన జాగ్రత్త తీసుకుంటుంది.

**కార్డుదారులకు ఇన్సూరెన్స్ కవర్**

కార్డు రకాన్ని బట్టి దిగువ పేర్కొన్న బీమా కవరేజ్ వర్తిస్తుంది. వర్తించే బీమా కవర్ కోసం దయచేసి వెల్కమ్ బుక్‌లెట్ చూడండి.

**ఎయిర్ యాక్సిడెంట్ కవర్:** విమాన టికెట్ యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుపై కొనుగోలు చేసినట్టు అయితే ఆ ఘటనకు 90 రోజుల ముందు దుకాణంలో యాక్సిస్ క్రెడిట్ కార్డు ఉపయోగించినా లేదా ఏటీఎం ద్వారా నగదు విత్‌డ్రా చేసినట్టు అయితే ఎయిర్ యాక్సిడెంట్ చెల్లుతుంది. ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ కింద వచ్చే డబ్బు అందుకునేందుకు కార్డుదారు నామినీకి అర్హత ఉంటుంది, అయితే అందుకు యాక్సిస్ బ్యాంకుకు బకాయిలన్నీ చెల్లించాల్సి ఉంటుంది. బకాయి మొత్తాన్ని సర్దుబాటు చేసుకునేందుకు ఇన్సూరెన్స్ మొత్తంపై మొదటి హక్కు యాక్సిస్ బ్యాంకుకు ఉంటుంది.

**జీరో లాస్ట్ కార్డు లయబిలిటీ:** మోసపూరిత కొనుగోలు లావాదేవీలపై రక్షణ అందుబాటులో ఉంది. కార్డు పోయిందని యాక్సిస్ బ్యాంకుకు కార్డుదారు తెలియజేసిన నాటికి 30 రోజుల ముందు లావాదేవీలకు ఈ రక్షణ లభిస్తుంది. మోసపూరిత లావాదేవీలకు మాత్రమే ఈ రక్షణ లభిస్తుంది. దీనికి తప్పనిసరిగా

జతగా ఎఫ్ఐఆర్ ఉండాలి. ఎటీఎం, పిన్/పాస్‌వర్డ్/ఓటీపీ/ఎంపిన్/సీవీవీ ఆధారిత లావాదేవీలకు ఈ రక్షణ లభించదు.

**కొనుగోలు రక్షణ:** క్రెడిట్ కార్డుపై జరిపిన కొనుగోళ్లు 90 రోజుల్లోపు అగ్నిప్రమాదానికి గురైనా లేదా చోరీ అయినా ఇది రక్షణ అందిస్తుంది. కాని, దీనికి తప్పనిసరిగా ఎఫ్ ఐఆర్ జత చేయాలి. ఒకవేళ ఖాతాదారు నిర్లక్ష్యంగా కారణంగా ఆ నష్టం సంభవించినట్టు అయితే దాన్ని కవర్ చేయాలి. నగలు లేదా కుళ్లిపోయే వస్తువులకు ఇది కవర్ కాదు.

**ధరల రక్షణ:** ప్రకటనలో తక్కువ ధర చూపిన వస్తువుకు యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు ద్వారా ఎక్కువ చెల్లించినట్టు అయితే ఆ ధరల తేడాను ( అదే బ్రాండ్, తయారీ, మోడల్ పేరు మరియు/లేదా నెంబర్) ఈ కవర్ రీయింబర్స్ చేస్తుంది. ఇది అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లేదా ప్రముఖ ఆన్‌లైన్ కొనుగోలు సైట్‌లో కొనుగోలు చేసిన వస్తువులకు అది కూడా అసలు ధ రూ.2500 కంటే ఎక్కువ ఉన్నట్టు అయితే ఈ కవర్ వర్తిస్తుంది. తక్కువ ధర అదే ఈ-కామర్స్ కంపెనీ ప్రింట్ చేసిన ప్రకటనలో ఉండాలి, కొనుగోలు చేసిన 3 రోజుల్లోపు అది ప్రచురించబడాలి. ఆ ప్రకటన ప్రచురితమైన 7 రోజుల్లో క్లెయిమ్ సమాచారం అందించాలి. (ఈ ఫీచర్ కింద కవరయ్యే ఐటెమ్స్ కోసం బ్యాంకుకు సంప్రదించండి.)

**క్రెడిట్ షీల్డ్:** ప్రమాదవశాత్తు మరణం సంభవించినట్టు అయితే కార్డుపై బకాయిపడిన నిర్దేశిత మొత్తాన్ని ఇది కవర్ చేస్తుంది.

**చెక్ ఇన్ బ్యాగేజీలో జాప్యం:** విదేశాలకు ప్రయాణం చేసే సందర్భంలో బ్యాగేజీ అందుకోవడంలో 6 గంటల కంటే ఎక్కువ జాప్యం చోటుచేసుకుంటే ప్రాథమిక అవసరాలకు ఉపయోగించే వస్తువుల ఖర్చు రీయింబర్స్ చేయడం జరుగుతుంది. అయితే ఇది యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుపై కొనుగోలు చేసిన విమాన టికెట్‌కు మాత్రమే వర్తిస్తుంది. చెక్డ్ బ్యాగేజీ అంటే బీమా చేయించుకున్న వ్యక్తి, అందించిన బ్యాగేజీని అంతర్జాతీయ విమానయాన సంస్థ/కెరీర్ అంగీకరించి ఉండాలి. అంతే కాదు బీమా చేయించుకున్న వ్యక్తి అందుకున్న బ్యాగేజీ రసీదుకు తగిన రీతిలోనే ప్రయాణం చేయాలి.

**చెక్ ఇన్ బ్యాగేజ్ కోల్పోవడం:** విదేశీ ప్రయాణ సమయంలో బ్యాగేజ్ పోగొట్టుకోవడం లేదా బ్యాగేజ్‌కు జరిగే నష్టాన్ని ఇది కవర్ చేస్తుంది. అయితే యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు ద్వారా కొనుగోలు చేసిన విమాన టికెట్టుకే ఇది వర్తిస్తుంది. చెక్డ్ బ్యాగేజీ అంటే బీమా చేయించుకున్న వ్యక్తి, అందించిన బ్యాగేజీని అంతర్జాతీయ విమానయాన సంస్థ/కెరీర్ అంగీకరించి ఉండాలి. అంతే కాదు బీమా చేయించుకున్న వ్యక్తి అందుకున్న బ్యాగేజీ రసీదుకు తగిన రీతిలోనే ప్రయాణం చేయాలి.

**ట్రావెల్ డాక్యుమెంట్లు పోగొట్టుకున్నప్పుడు:** విదేశాల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు పాస్ పోర్టు పోగొట్టుకోవడం, ఇతర ప్రయాణ పత్రాలు సహా అవసరమైన సందర్భంలో పోగొట్టుకున్న పాస్‌పోర్టు కోసం దరఖాస్తు ఫీజకయ్యే ఖర్చును ఈ కవర్ చేస్తుంది. యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు ద్వారా విమానటికెట్ కొనుగోలు చేసినప్పుడు మాత్రమే ఈ చెల్లుతుంది.

K) **డీఫాల్ట్**

1) డీఫాల్ట్ చోటుచేసుకున్నప్పుడు అంటే తుది చెల్లింపు తేదీ నాటికి కనీసం మొత్తం కూడా చెల్లింపు జరపకపోయినా లేదా కార్డు సభ్యుడి ఒప్పందంలో ఏదైనా క్లాజ్‌ను ఉల్లంఘించినట్టు అయితే పోస్టు, ఫ్యాక్స్, టెలిఫోన్, ఈ-మెయిల్, ఎస్ఎంఎస్ మెసేజింగ్ మరియు/లేదా బకాయిల వసూలు కోసం నియమించుకున్న థర్డ్ పార్టీల ద్వారా కార్డుదారుకు గుర్తు చేయడం జరుగుతూ ఉంటుంది. అలా నియమించుకున్న థర్డ్ పార్టీ ఏదైనా సరే ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ (ఐబీఏ) బకాయి వసూళ్లు కోడ్‌కు కట్టుబడి ఉంటుంది.

2) కార్డుదారు డీఫాల్ట్‌కు పాల్పడినట్టు అయితే తన సొంత విచక్షణ మేరకు ఈ చర్యలు తీసుకునే అధికారం బ్యాంకుకు ఉంటుంది:

a. కార్డుదారుకు క్రెడిట్ కార్డు సదుపాయాలు తొలగించడం.

b. కార్డుపై బకాయి ఉన్న మొత్తాన్ని తక్షణమే చెల్లించాలని కార్డుదారును కోరడం

c. బ్యాంకులో కార్డుదారుని పేరుతున్న డబ్బు/డిపాజిట్లు/అకౌంట్లను బకాయిలకు బదులుగా తీసుకునేందుకు, సెట్ అఫ్ చేసేందుకు బ్యాంకుకు అధికారం ఉంటుంది.

3) డీఫాల్ట్ చోటుచేసుకున్నట్టు అయితే, డీఫాల్ట్ రిపోర్టును క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలు, లేదా చట్టప్రకారం ఆమోదం పొందిన ఇతర ఏజెన్సీలకు బ్యాంకు నివేదిస్తుంది. కార్డుదారును డీఫాల్టర్‌గా పేర్కొనేందుకు బిల్లింగ్ స్టేట్‌మెంట్‌పై ఉండే బిల్లింగు తేదీ, చెల్లింపు తుది తేదిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

4) డీఫాల్ట్ రిపోర్టు విత్‌డ్రాయల్ చేసే ప్రక్రియ, అలాగే బకాయిలు మొత్తం సెటిల్ చేసిన తర్వాత డీఫాల్ట్ రిపోర్టు తొలగించేందుకు పట్టే వ్యవధి:

* కార్డుదారు డేటాను సిబిల్ – క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్‌కు సిబిల్ సూచించిన ఫార్మట్‌లో ప్రతీ నెలా బ్యాంకు అందజేస్తుంది. ఈ డేటాలో కార్డుదారు విషయంలో గత నెలకు సంబంధించిన రీపేమెంట్ స్థితి, డీఫాలర్లు, ప్రస్తుత సమాచారం ఉంటుంది. అలా సమర్పించిన డేటాను మరో ముప్పై రోజుల్లోపు సిబిల్ తమ సర్వరులో అప్‌లోడ్ చేస్తుంది.

5) కార్డుదారు మరణం/శాశ్వత వైకల్యం సంభవించిన సమయంలో బకాయిల రికవరీ: బకాయి పడిన పూర్తి మొత్తం (బిల్లింగ్ కాని లావాదేవీలు సహా) తక్షణమే యాక్సిస్ బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుంది. కార్డుదారు ఎస్టేట్ నుంచి బకాయి మొత్తాన్ని రికవర్ చేసుకునే అధికారం యాక్సిస్ బ్యాంకుకు ఉంటుంది. అంతే కాదు బ్యాంకులో కార్డుదారు పేరుతో ఉన్న డబ్బు/డిపాజిట్/అక్కౌంట్ల నుంచి బకాయి మొత్తాన్ని బ్యాంకు రికవర్ చేసుకుంటుంది.

## L) డిస్‌క్లోజర్

క్రెడిట్ సమాచారం సహా దానికే పరిమితం కాకుండా మీ ప్రస్తుత బ్యాలెన్స్, చెల్లింపు చరిత్ర, డెమొగ్రాఫిక్ వివరాల వంటివి షేర్ చేసుకునేందుకు ఆర్‌బీఐతో గుర్తింపు పొందిన క్రెడిట్ బ్యూరోలతో యాక్సిస్ బ్యాంకు ఒప్పందం కుదుర్చుకోవచ్చు. క్రెడిట్ ఇవ్వాలా వద్దా అనే దానిపై క్రెడిట్ బ్యూరోలు ఎటువంటి అభిప్రాయం, సంకేతం లేదా వ్యాఖ్యలు చేయవు.

అవసరమైన బకాయిలను సకాలంలో చెల్లించడం ద్వారా మంచి క్రెడిట్ చరిత్ర కలిగి ఉండటం మీకు మంచిది. క్రెడిట్ బ్యూరోలు అందుబాటులో ఉన్నందున, బాధ్యతాయుతమైన కస్టమర్లు రుణదాతల నుంచి వేగవంతమైన, పోటీతత్వంతో కూడిన సేవలు ఆశించవచ్చు. క్రెడిట్ బ్యూరోలతో  కస్టమర్ల డిఫాల్ట్ అందుబాటులో ఉంటుంది గనక అది భవిష్యత్తు అవసరాల కోసం మీ క్రెడిట్ యోగ్యతను ప్రభావితం చేస్తుంది. యాక్సిస్ బ్యాంక్ కస్టమర్ సమాచారాన్ని నెలవారీ ప్రాతిపదికన లేదా బ్యాంక్ మరియు క్రెడిట్ బ్యూరోల మధ్య అంగీకరించిన ఇతర సమయ వ్యవధిలో క్రెడిట్ బ్యూరోలకు నివేదిస్తుంది. ఏదైనా బిల్లింగ్ వివాదం యాక్సిస్ బ్యాంకు దృష్టికి తీసుకువచ్చినట్టు అయితే  ఆ వివాదం సమసిపోయేంత వరకు క్రెడిట్ బ్యూరోలకు సమాచారం నివేదించడాన్ని బ్యాంకు నిలిపివేస్తుంది. కార్డుదారు/యాడ్ ఆన్ కార్డుదారు(లు)కు సంబంధించి కార్డుదారు తన బాధ్యతను నిర్వర్తించడంలో ఏదైనా డీఫాల్ట్‌కు పాల్పడిన విషయాలు  అవసరమైనది, తగినదని అని భావించిన సమాచారాన్నిప్రస్తుతమున్న లేదా ముందు ముందే వచ్చే క్రెడిట్ బ్యూరోలకు యాక్సిస్ బ్యాంకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది. ఈ విషయంలో బ్యాంకుకు అధికారం ఉందని కార్డుదారు అంగీకరిస్తున్నారు.
క్రెడిట్ బ్యూరోలకు సమాచారాన్ని బహిర్గతం చేయడానికి యాడ్-ఆన్ కార్డ్ హోల్డర్(లు) నుండి సమ్మతి తెలియజేస్తున్నారు. అటువంటి సంస్థలు బ్యాంకులు/ఆర్థిక సంస్థలు, ఇతర రుణసంస్థలకు ప్రాసెస్ చేయబడిన సమాచారం లేదా డేటా లేదా ఉత్పత్తులను మరింత అందుబాటులో ఉంచవచ్చు. క్రెడిట్ బ్యూరోలు అంటే క్రెడిట్ బ్యూరోలు, క్రెడిట్ రెఫరెన్స్ ఏజెన్సీలు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు లేదా రుణగ్రహీతలకు సంబంధించిన క్రెడిట్ సమాచారాన్ని సేకరించడం, క్రోడీకరించడం, ప్రచారం చేయడం కోసం RBIచే ఏర్పాటు చేయబడిన అధీకృత సంస్థలు.

డైరెక్ట్ మార్కెటింగ్ కాల్స్ లేదా టెలికాలింగ్/యాక్సిస్ బ్యాంకు లేదా/తన అనుబంధ సంస్థలు. ఏజెంట్ల నుంచి టెలిసేల్స్ కాల్స్ అందుకోవడం కార్డుదారుకు ఇష్టం లేనట్టు అయితే వారు ట్రాయ్ వెబ్‌సైట్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రొవైడర్ కస్టమర్ ప్రిఫరెన్స్ రిజిస్టర్‌లో తమ పేరు నమోదు చేసుకోవచ్చు.

బ్యాంకింగ్ కోడ్స్ & స్టాండర్డ్స్ బోర్డు ఆఫ్ ఇండియా (బీసీఎస్‌బీఐ)లో యాక్సిస్ బ్యాంకు సభ్యురాలు.  బీసీఎస్‌బీఐ కోడ్ ప్రకారం మా నిబద్ధతను తెలుసుకునేందుకు దయచేసి మా వెబ్‌సైట్ హోమ్‌పేజీని సందర్శించండి.

M) ఆర్బిట్రేషన్ క్లాజ్

వీటికి సంబంధించి ఉత్పన్నమయ్యే అన్ని వివాదాలు, విభేదాలు మరియు / లేదా దావాలు లేదా ప్రశ్నలు, లేదా ఏ విధంగానైనా స్పృశించేవి లేదా వాటికి సంబంధించినవి, వాటి అర్థం లేదా ప్రభావం లేదా హక్కు, బాధ్యతలు ఇక్కడ సూచించబడినవి ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ చట్టం 1996, లేదా దానికి చేసిన ఏదైనా చట్టబద్ధమైన సవరణలు ప్రకారం రుణదాత / బ్యాంక్ ద్వారా నామినేట్ చేయబడే ఏకైక మధ్యవర్తి ద్వారా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించబడతాయి. ఒకవేళ అలా నియమించిన మధ్యవర్తి మరణం సంభవించినప్పుడు, ఇష్టపడని సందర్భంలో, తిరస్కారం, నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా మధ్యవర్తిగా వ్యవహరించలేకపోతే రుణదాత / బ్యాంక్ ఏకైక మధ్యవర్తిగా కొత్త వారిని నియమించవచ్చు. తన తీర్పునకు సంబంధించి అట్టి మధ్యవర్తి ఎటువంటి కారణాలు తెలియజేయాల్సిన అవసరం లేదు, అలాగే అట్టి ఆర్బిట్రేటర్ తీర్పునకు అన్ని పక్షాలు కట్టుబడి ఉండాలి. మధ్యవర్తిత్వ చర్యలు ముంబైలో మాత్రమే జరుగుతాయి.

N) నిషేధ క్లాజ్

లాటరీ టికెట్లు, నిషేధించిన లేదా బహిష్కరించిన మ్యాగజైన్లు కొనుగోలు చేయడం, స్వీప్‌స్టేక్స్‌లో పాల్గొనడం, కాల్ బ్యాక్ సర్వీసులకు చెల్లింపులు మరియు/లేదా అలాంటి వస్తువులు/కార్యకలాపాలకు చెల్లింపుల వంటి విదేశీ మారకాన్ని అనుమతించని పనుల కోసం ఇంటర్నెట్ లేదా ఇతర్రతా వాటి కోసం ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డులు ఉపయోగించరాదు.

O) ఫెమా (ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్)

i) భారతదేశం వెలుపల లావాదేవీల కోసం కార్డు ఉపయోగమన్నది ఆర్‌బీఐకి చెందిన ఎక్స్ఛేంజ్ కంట్రోల్ నిబంధనలు, ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్, 1999 సహా వర్తించే చట్టాలకు లోబడి ఉండాల వీటిని ఉల్లంఘించినట్టు అయితే నేరపరమైన చర్య మీపై చేపట్టడం జరుగుతుంది.

ii) ఎలక్ట్రానిక్/ఇంటర్నెట్ ట్రేడింగ్ పోర్టల్స్ ద్వారా విదేశీ కరెన్సీ వ్యాపారం కోసం ప్రత్యక్షంగా/పరోక్షంగా చెల్లింపులకు క్రెడిట్ కార్డులను ఉపయోగించరాదు. నియంత్రణ మార్గదర్శకాల ప్రకారం ఇది నిషేధం.

iii) ఈ కార్డు భారతదేశంతో పాటు విదేశాల్లోనూ ఉపయోగించేందుకు చెల్లుతుంది. అయితే నేపాల్, భూటాన్‌లో విదేశీ కరెన్సీ లావాదేవీలు చేసేందుకు ఇది చెల్లదు.

iv) ఎన్‌ఆర్‌ఐ కస్టమర్లు 100% చెల్లింపును యాక్సిస్ బ్యాంకు ఎన్‌ఆర్‌ఈ ఖాతా ద్వారా కచ్చితంగా ఆటో పే మోడ్ విధానంలో చెల్లించాల్సి ఉంటుంది.

v) ఎన్‌ఆర్‌ఐ కస్టమర్ల నుంచి నగదు చెల్లింపు అంగీకరించబడదు.

**P) కార్డు అకౌంట్‌లో అనధికారిక ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలు**

1) బ్యాంకుకు సరైన మొబైల్ నెంబర్ అందించని ఖాతాదారులకు ఎటీఎం క్యాష్ విత్ డ్రాయల్ మినహా ఇతర ఏ రకమైన ఎలక్ట్రానిక్ లావాదేవీల సదుపాయాన్ని బ్యాంకు అందించదు.

2) లావాదేవీలు/స్టేట్‌మెంట్ బ్యాలెన్స్/కస్టమరుకు అందించిన రికార్డుల్లో ఏమైనా తప్పిదాలు ఉన్నట్టు అయితే అట్టి విషయాన్ని బ్యాంకుకు లిఖితపూర్వకంగా ఏడు (7) రోజుల్లోపు కస్టమర్ తెలియజేయాల్సి ఉంటుంది.

3) వాటికి వ్యతిరేకంగా ఏదైనా సమాచారాన్ని బ్యాంకు ఏడు (7) పనిదినాల తర్వాత అందుకున్నట్టు అయితే, కస్టమర్ల బాధ్యత అన్నది బ్యాంకు ఆమోదిక విధానాన్ని బట్టి నిర్ధారించడం జరుగుతుంది. అది బ్యాంకు వైబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.

4) మీ ఆదేశాలకు సంబంధించిన బ్యాంకు నిర్వహించే రికార్డులు వాటి వివరాలు (జరిపిన లేదా అందుకున్న చెల్లింపులు సహా వాటికే పరిమితం కాకుండా) అవి ఇందులో పేర్కొన్న నిబంధనల ప్రకారం ఎలక్ట్రానిక్ లేదా పత్రాల రూపంలోగాని ఉండవచ్చు. అట్టి ఆదేశాలు లేదా వివరాలు మీరు ఇచ్చిన స్పష్టమైన రుజువులుగా భావించడం జరుగుతుంది.

5) రిపోర్టు చేసే సమయానికి సంబంధించి తలెత్తే ఏదైనా వివాదం మరియు/లేదా అకౌంట్‌కు సంబంధించిన లావాదేవీ/లు లేదా సదరు అకౌంట్‌కు సబంధించిన ఏదైన విషయంలో, దాన్ని నిర్ధారించే విషయంలో తగిన సమయం తీసుకునే హక్కు మరియు/లేదా ఆ వివాదాస్పద లావాదేవీకి సంబంధించిన వాస్తవాన్ని నిర్ధారించే విషయంలో బ్యాంకుకు అధికారం ఉంటుంది. అలాగే కార్డు అకౌంటుకు సంబంధించి థర్డ్ పార్టీ మోసం లేదా సదరు మోసం విషయంలో మీ పాత్ర లేనట్టు అయితే అట్టి విషయంలో మీ బాధ్యత ఆర్‌బీఐ జారీ చేసిన "కస్టమర్ ప్రొటెక్షన్- లిమిటెడ్ లయబిలిటీ ఆఫ్ కస్టమర్స్ ఇన్ అన్‌అథరైజ్డ్ ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్స్" మార్గదర్శకాలకు లోబడి ఉంటుంది. ఈ నిబంధనల్లో ఎప్పటికప్పుడు చోటుచేసుకునే మార్పులు వర్తిస్తాయి, ఆ సమయంలో వాటికి కట్టుబడి ఉండాల్సి ఉంటుంది.

6) కస్టమర్ కేర్/కస్టమర్ సమస్యల పరిష్కారం కోసం సంప్రదించే వివరాలు కోసం దయచేసి మా వెబ్‌సైట్ www.axisbank.com/support సందర్శించండి.

## Q) సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు

1) సెక్యూర్డ్ క్రెడిట్ కార్డ్‌లు లేదా బ్యాంక్ మంజూరు చేసిన ఏదైనా ఇతర సదుపాయం కింద బ్యాంకుకు కస్టమర్ చెల్లించాల్సిన మొత్తం డబ్బు, తుది బ్యాలెన్స్‌కు ఫిక్స్‌డ్ డిపాజిట్ నిరంతర భద్రతగా పనిచేస్తుంది.

2) డీఫాల్ట్ జరిగినా లేదా క్రెడిట్ సదుపాయం లేదా సదుపాయాలను డిమాండ్ చేసినప్పుడు చెల్లించనిచో, దీని కోసం అందించిన ఫిక్స్‌డ్/టర్మ్ డిపాజిట్ లేదా సెక్యూరిటీలు/ఫిక్స్‌డ్ లేదా టర్మ్ డిపాజిట్లను ముందస్తుగా ఎన్‌క్యాష్ చేసుకునేందుకు బ్యాంకు లేదా దానికి చెందిన శాఖల్లో కస్టమర్ బాధ్యతలు అంటే ఆ మొత్తం చెల్లించే బాధ్యతల నుంచి కస్టమరును విముక్తి చేసేందుకు బ్యాంకు అన్ని సహేతకుమైన చర్యలు చేపట్టడం అట్టి వాటిని ట్రాన్స్‌ఫర్/అసైన్ చేయడం జరుగుతుంది.

3) కస్టమర్ల అర్హతను బట్టి తన స్వీయ విచక్షణ మేరకు సెక్యూర్డ్ క్రెడిట్ కార్డుతో లింక్ చేయబడిన ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై తాత్కాలిక హక్కు తొలగించే అధికారం బ్యాంకుకు ఉంది.

**డిస్క్లెయిమర్:**

యూజర్ లేదా ఏ వ్యక్తికైనా ప్రత్యక్షంగా గాని లేదా పరోక్షంగా గాని లేదా పర్యవసానంగా తలెత్తే నష్టం లేదా డ్యామేజీకి బ్యాంక్, దాని ఉద్యోగులు, ఏజెంట్లు లేదా కాంట్రాక్టర్లు బాధ్యత వహించరు. అది రెవెన్యూ లాభం, వ్యాపారం, కాంట్రాక్టులు లేదా ఊహించిన పొదుపు లేదా గుడ్‌విల్, సాఫ్ట్‌వేర్ సహా ఏదైనా పరికరం ఉపయోగం లేదా విలువ నష్టం అది ఊహించినది కావచ్చు, కాకపోనూవచ్చు సహా వాటికే పరిమితం కాదు. అట్టి దానికి బ్యాంకు తరపున తలెత్తే జాప్యం, అంతరాయం, సస్పెన్షన్ లేదా తప్పును సరిదిద్దడంలో లోపం, విజ్ఞప్తిని అందుకోవడం, ప్రాసెస్ చేయడంలోనూ వాటిని రూపొందించడం లేదా స్పందించడంలో చోటుచేసుకునే జాప్యం, వైఫల్యం, అంతరాయం, సస్పెన్షన్, ఆంక్షలు లేదా ఏదైనా సమాచారం లేదా సందేశాన్ని టెలికమ్యూనికేషన్ పరికరం ద్వారా లేదా ఏదైనా సర్వీసు ప్రొవైడర్ నెట్‌వర్క్ నుంచి యూజర్ నుంచి అందుకోవడం లేదా పంపించడం, బ్యాంక్ సిస్టమ్ లేదా ఏదైనా సర్వీస్ ప్రొవైడర్ నెట్‌వర్క్ మరియు/లేదా ఈ సదుపాయం కల్పించేందుకు అట్టి సేవలను ఏదైనా థర్డ్ పార్టీ టెలికమ్యూనికేషన్ పరికరాల విచ్ఛిన్నం, అంతరాయం, సస్పెన్షన్ లేదా వైఫల్యం చెందడం వంటి వాటికి బాధ్యత వహించదు. యాక్సిస్ బ్యాంక్ తన స్వీయ విచక్షణ మేరకు ఎక్స్‌టర్నల్ సర్వీస్ ప్రొవైడర్/ర్లు లేదా ఏజెంట్/ల సేవలను తన ఉత్పత్తులకు అవసరాలకు తగినట్టుగా అవసరమైన నిబంధనల మేరకు ఉపయోగించుకోవచ్చు.

• దరఖాస్తును స్థితిని 21 పని దినాల్లోపు యాక్సిస్ బ్యాంకు తెలియజేస్తుంది.
• ఏదైనా డీల్స్, బహుమతులు, వౌచర్స్, రివార్డు పాయింట్ల రిడెంప్షన్, కార్డు యాక్టివేషన్ లేదా క్యాన్సిలేషన్ కోసం యాక్సిస్ ఎప్పుడూ కూడా కార్డు సీవీవీ, పిన్, ఓటీపీ లేదా ఇంటర్నెట్ పాస్‌వర్డ్ అడగదు. ఫోన్/ఈమెయిల్ ద్వారా వచ్చే అలాంటి విజ్ఞప్తులను పట్టించుకోకండి. ఏదైనా కరస్పాండెన్స్ కోసం అధికారిక వెబ్‌సైట్‌లో యాక్సిస్ బ్యాంకు కాంటాక్ట్ నెంబర్లు నిర్ధారించుకోండి.

• ఆన్‌లైన్/ఈ-కామ్ లావాదేవీలు జరిపేటప్పుడు ఆ వెబ్‌సైట్ మరియు/లేదా ఆ పోర్టల్ విశ్వసనీయతను చూసుకోండి. డబ్బు కోసం మోసాలకు పాల్పడే నకిలీ వెబ్‌సైట్ల విషయంలో జాగ్రత్తగా ఉండండి.

• కస్టమర్ వ్యక్తిగత ఉపయోగం కోసం కార్డును బ్యాంకు జారీ చేసింది. వారి తరపున లేదా థర్డ్ పార్టీకి ప్రయోజనం కల్పించేందుకు జరిపే లావాదేవీలను బ్యాంకు ప్రోత్సహించదు, సపోర్టు చేయదు.

• మర్చెంట్ రీఫండ్స్/అంతర్జాతీయ లావాదేవీలపై వివాదాలకు సంబంధించి కరెన్సీ ఒడిదొడుకుల్లో తలెత్తే రేటు తేడాను కస్టమర్ భరించాల్సి ఉంటుంది.

కాంటాక్ట్ ఛానెల్స్

**కస్టమర్ సర్వీసులు**

భారతదేశం నుంచి ల్యాండ్ లైన్ లేదా సెల్‌ఫోన్ ద్వారా 1860 500 5555 లేదా 1860 419 5555

ఏస్ క్రెడిట్ కార్డుల కోసం: 1860 419 1919
బర్గండీ ప్రైవేట్ కార్డుల కోసం: 1800 210 8888
ప్రీమియం కార్డుల కోసం: విస్తారా ఇన్ఫినైట్, రిజర్వ్, సెలక్ట్, అట్లాస్, మైల్స్ అండ్ మోర్ సెలక్ట్ అండ్ ఇన్ఫినైట్, దయచేసి ఇక్కడ సంప్రదించండి: 1800 419 0065

+91 - 22-27648000 భారతదేశం వెలుపలి నుంచి కాల్ చేసేందుకు.

ఈమెయిల్ ఐడీ: axisbank.com/support
ఏస్ క్రెడిట్ కార్డుల కోసం ఈమెయిల్ ఐడీ: service.acecard@axisbank.com

ఎల్‌ఐసీ కార్డుల కోసం: 1800 419 0064
ఈమెయిల్ ఐడీ: liccards@axisbank.com

**ఫిర్యాదు పరిష్కారం /పై స్థాయి**

శ్రీ సీజర్ పింటో, నోడల్ ఆఫీసర్ గారికి

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎన్‌పీసీ 1, 5వ అంతస్తు, "గిగాప్లెక్స్ ", ప్లాట్ నెం. ఐ.టీ.5, ఎంఐడీసీ, ఐరోలీ నాలెడ్జ్ పార్క్, ఐరోలి, నవి ముంబయి - 400 708. ఈమెయిల్ ఐడీ:

nodal.officer@axisbank.com, ఫోన్. 91-080-61865200. సమయం: ఉ.9:30 నుంచి సా.5:30 (సోమవారం నుంచి శుక్రవారం)

ఉ. 9:30 నుంచి  మ. 2:00 (శనివారం) బ్యాంకింగ్ సెలవులు మినహా